జై తెలంగాణ జైజై తెలంగాణ



# మేనిఫెస్టో

## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

మన హైదరాబాద్
అందరికంటే ముందు
అభివృద్ధిలో ముందు

# తెలంగాణ రాష్ట్ర సమితి

కారు గుర్తుకు ఓటేయండి.. కేసీఆర్‌ను బలపరచండి.. నగరాభివృద్ధికి సహకరించండి

ఇది హైదరాబాద్ నగర సమగ్ర, సుస్థిర అభివృద్ధికి
టీఆర్ఎస్ పార్టీ ప్రతిపాదిస్తున్న ఎన్నికల ప్రణాళిక.
సురక్షితమైన, సుందరమైన, పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన నగరం దిశగా
ప్రారంభించిన ప్రయాణానికి అండదండలివ్వండి. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో

## కారు గుర్తుకే ఓటేయ్యండి..

### టీఆర్ఎస్ అభ్యర్థులను కార్పొరేటర్లుగా గెలిపించండి

---

## ‘ఈ ప్రగతి ప్రయాణంలో
## కలిసి రావాల్సిందిగా తోటి హైదరాబాదీలకు
## విజ్ఞప్తి చేస్తూ ఆహ్వానిస్తున్నాం!’

## తెలంగాణ రాష్ట్ర సమితి

### గ్రేటర్ హైదరాబాద్

# మన నగరం
# మన పార్టీ
# మన పాలన



# మన నగరం- మన పార్టీ - మన పాలన

ప్రజా సంక్షేమానికి కట్టుబడి నాటి తరం మేటి నేతలు చేసిన మంచిపనులు నేటికీ వెలుగు చూపుతున్నాయి. రాజకీయాల జోలికి పోకుండా ప్రజల అభివృద్ధే మనోరథంగా స్వీకరించిన రాజనీతిజ్ఞులకే చరిత్ర బ్రహ్మరథం పడుతుంది. అలాంటి ప్రభుత్వాలే భవితకు దారిదీపాలవుతాయి. జాతికి ఆదర్శ పాఠాలుగా మిగులుతాయి. దేశంలో 29 వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర ప్రగతికి అలాంటి నిఖార్సైన దార్శనికత, నిబద్ధమైన నాయకత్వం, అడుగడుగునా నిజాయతీ ఉట్టిపడే పాలనే దారి చూపుతుందని టీఆర్ఎస్ ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. ఆ నమ్మకానికి అనుగుణంగానే పాలనపథంలో స్థిరంగా అడుగులు వేస్తోంది.

హైదరాబాద్ మహానగరానికి ఉన్నత చదువులకోసం తరలివచ్చిన యువత, ఉపాధి పేరిట ఉన్న ఊరు వదిలి నగరం చేరిన బడుగులు, కొత్త ఆశలతో బతుకు వెతుక్కుందామని వచ్చిన గ్రామీణ జనం... ఇలా ఎవరు పొట్టచేత పట్టుకుని వచ్చినా ప్రేమతో ఒడిలోకి పొదువుకునే సంస్కారం మన నగరం సొంతం. సంపన్నులను, సామాన్యులను ఒక్క తీరుగా కులం, ప్రాంతం, వర్గం, వర్ణం చూడకుండా మానవత్వమే మతంగా అక్కున చేర్చుకుని అన్నం పెట్టే చల్లని తల్లి... మన హైదరాబాద్!

నాలుగు శతాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగి, తెలంగాణ మెడలో వజ్రాలహారంలా వెలుగుతున్న హైదరాబాద్ అద్భుత వారసత్వాన్ని పదిలపరచడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తోంది. ఒడిని చేరిన కోటిన్నరకుపైగా బిడ్డలకు భరోసా ఇచ్చి, బతుకుదెరువు చూపిస్తున్న ఈ చల్లని నగరాన్ని మేలిమి సౌకర్యాలతో తీర్చిదిద్ది, అందరి నగరంగా నిలపాలన్న సదాశయంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ సర్కారు గడచిన ఆరేళ్లుగా కఠోర దీక్షతో పని చేస్తోంది. సత్వర సేవలు అందించి, సమస్యలకు సమర్థ పరిష్కారాలు సాధించి ఈ మహానగరాన్ని ప్రజలందరి జీవగడ్డగా నిలిపేందుకు కేసీఆర్ సారథ్యంలోని ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. అందుకే నగరంలో అడుగడుగునా అభివృద్ధి కనిపిస్తోంది. నగరవ్యాప్తంగా జరిగిన అభివృద్ధి వాస్తవాలను గిట్టనివాళ్లు చేసే విమర్శలు దాచిపెట్టలేవు. సగటు హైదరాబాదీల జీవితాల్లో విరబూసిన నవోదయానికి నరంలేని నాలుకలు చేసే అర్థంలేని ఆరోపణలు అడ్డుతెర కట్టలేవు. మట్టిగడ్డ చూడలేదని మార్పు ఆగిపోదు. మేఘాలు మూసుకున్నంత మాత్రాన తూర్పుతీరంలో సూర్యుడు ఉదయించకుండా నిలిచిపోడు. బంగరు తెలంగాణ సాకారమే సంకల్పంగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్... యావత్ తెలంగాణ ప్రజానీకానికి అడుగై, దీనుల గొడుగై ఉదయించిన ప్రభాతం. అభివృద్ధిని తన చిరునామాగా మార్చుకున్న ఆధునికం!

జనం మెచ్చిన ప్రభంజనమై సాగుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వం పనితీరులో అడుగడుగునా ప్రజా ప్రయోజన ముద్ర సుస్పష్టంగా కనిపిస్తోంది. వ్యవస్థలను మార్చే మహాద్భుత విప్లవాలకు హైదరాబాద్ వేదికవుతోంది. ప్రజల ప్రతి కష్టానికీ సమాధానం, వారి ప్రతి సమస్యకూ పరిష్కారం ప్రభుత్వం చూపగలుగుతోంది కాబట్టే  నేడు మొత్తానికి మొత్తంగా హైదరాబాద్ బతుకు చిత్రం మారుతోంది. సంకుచిత ప్రయోజనాల కోసం, స్వార్థ రాజకీయ అవసరాలకోసం హైదరాబాద్ నగర జీవనాన్ని నరకప్రాయం చేసిన గత ప్రభుత్వాల తప్పులను సరిదిద్దుతూ, వేయి ఖడ్గాలతో మునుపటి అంధకారాన్ని ఛేదిస్తూ, గడచిన ఆరేళ్లుగా తెలంగాణ వాకిట ప్రగతి పూలు పూయిస్తున్న టీఆర్ఎస్ పార్టీది పూర్తిగా ప్రజాపాలన! ఆకాశమే హద్దుగా నగరం పెరుగుతోంది. ఆమేరకు మౌలిక వనరులూ విస్తరించాలి.  సామాన్యుడి కష్టం తెలిసిన సర్కారే సమస్యలను వాస్తవిక దృష్టితో అర్థం చేసుకుని పరిష్కరించగలుగుతుంది.  ప్రజాప్రయోజనాలు శిరోధార్యమైన ప్రభుత్వమే పేదల గళమవుతుంది, బడుగుల బలమవుతుంది. నగరాన్ని వేధించే ప్రశ్నలకు సరైన జవాబులు వెదకగలుగుతుంది. మహానగరం అణువణువూ తెలిసిన ప్రభుత్వం ఇది. ఎక్కడి సమస్యలకు మూలాలు ఎక్కడ ఉన్నాయో అవగాహన కలిగిన ప్రజాసారథ్యం ఇది.  అందుకే ఐటీని రాజధాని నగరానికి మణిమకుటంగా తీర్చిదిద్ది లక్షలాది మందికి ఉపాధి వేదికగా విస్తరించగలిగింది.  టీఎస్ఐపాస్ తో పరిశ్రమలకు ఎర్ర తివాచీ పరచి, ఎనిమిదిన్నర లక్షల మందికి ఉపాధినిచ్చి దేశంలోనే తెలంగాణాన్ని ఎలుగెత్తి చాటగలిగింది. లక్షల సంఖ్యలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టి పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టగలిగింది. మెతుకు కోసం, బతుకు కోసం అంగలార్చే పాతికవేలమంది పేదసాదలకు జీహెచ్ఎంసీ సారథ్యంలో అయిదు రూపాయలకే రోజూ భోజనం అందించి నగరం అమ్మతనాన్ని ఘనంగా చాటిచెప్పగలిగింది.  'షీ టీమ్స్' తో నగర మహిళకు భద్రత భరోసా కల్పించినా, ఎల్ఈడీ బల్బులతో హైదరాబాద్ వీధుల్లో వెలుగు శోభలు నింపినా, మిషన్ భగీరథతో నీటి కొరత తీర్చినా, పరిశ్రమలు గృహావసరాలకు 24 గంటలు నిరంతర విద్యుత్తు సరఫరా చేసినా, ప్రయాణ జాప్యానికి కోతపెడుతూ నగరం మెడలో కంఠాభరణంగా దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిని నిర్మించినా... తెలంగాణ ఆవిర్భావ ఆదర్శాలను నిజం చేయాలన్న టీఆర్ఎస్ ప్రభుత్వ సంకల్ప శుద్ధే కారణం!

గుండె బలం కద్దుగా, ఆకాశమే హద్దుగా, పేదల చేతిలో పాశుపతమై సమస్యలతో వెన్ను చూపని పోరాటం చేస్తున్న కేసీఆర్ దార్శనికతే కళ్లుచెదిరే ఈ  ప్రగతికి ఆధారం. కువిమర్శలకు వెరవకుండా, త్యాగాలను వరిస్తూ, కష్టాలను భరిస్తూ- జనంకోసం నిశ్చయంగా నిర్భయంగా నిలబడి, పోరాడి హైదరాబాద్ మహానగరానికి దేశపటంలో ఉజ్జ్వల స్థానం కల్పించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.  ప్రజాహితమే సంకల్పంగా, పేదలకోసం పూరించిన శంఖంగా, తెలంగాణ జయ పతాకగా సమస్యలతో సమరం సాగిస్తున్న టీఆర్ఎస్‌ను అక్కున చేర్చుకుని ఆశీర్వదించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. 'దేవుడా... చేపలతో సరస్సును నింపినట్టుగా నా నగరాన్ని ప్రజలతో నింపేయి'  అంటూ ఆనాడు కుతుబ్ షా ప్రార్థించారు. కోటికిపైగా జనంతో ఇప్పుడు మన నగరం అచ్చంగా సరస్సులో నిండిన చేపల మాదిరిగానే కిటకిటలాడుతోంది.

మినీ భారతంలా కళకళలాడుతున్న మన నగరానికి జనం సమస్యలను పరిష్కరించే సంస్కారాన్ని అణువణువునా పుణికిపుచ్చుకున్న ప్రభుత్వమే సరైన దారి చూపగలదు. ఆరేళ్లుగా ప్రజాహితమే పరమావధిగా ఈ రాష్ట్రంలో పాలన సాగిస్తున్న టీఆర్ఎస్ మీ శుభాశిస్సులు కోరుతూ మీ ముందుకు వస్తోంది.  ప్రజల మేనిఫెస్టోని మీ ముందుకు తెస్తోంది. మీ ఆశీర్వాదాన్ని సవినయంగా కోరుతోంది..



# టీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళిక...

**ఎన్నికల** ప్రణాళికలనేవి కేవలం కాగితాలకే పరిమితమైపోతున్న నేటి రాజకీయాల్లో 2016 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తాను ప్రకటించిన పార్టీ ప్రణాళిక (మేనిఫెస్టో)ను వందకు వంద శాతం అమలు చేసిందని సగర్వంగా ప్రకటిస్తున్నాం. కేవలం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవే కాదు.. చెప్పని అంశాలను కూడా అనేకం ప్రజల సౌకర్యార్థం అందుబాటులో ఉంచి అమలు చేసిన ఘనత టీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందనడంలో అతిశయోక్తిలేదు. ఇటీవలి రాజకీయాల్లో ఇదో అరుదైన అంశం. మాకు తెలంగాణ ప్రజల పట్ల, హైదరాబాద్ అభివృద్ధిపై ఉన్న నిబద్ధతకు ఇదే నిదర్శనం. మేం చెప్పనవి, అమలు చేసిన పలు కార్యక్రమాలు...

- నగర ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాల కోసం బస్తీదవాఖానాలు ఏర్పాటు చేశాం. దీనిపై మేం మేనిఫెస్టోలో చెప్పలేదు. చెప్పకపోయినా అమలు చేశాం. నగరంలో 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. ఇవి అద్భుతంగా పనిచేస్తున్నాయి. రోజుకు లక్ష మంది ప్రజలు వీటి సేవలను వినియోగించుకుంటున్నారు.
- రూపాయికే నల్లాకనెక్షన్ పథకాన్ని కూడా అమలు చేశాం. వాస్తవానికి దీన్ని మనం గత జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా ఎక్కడ ప్రకటించలేదు. ప్రకటించకపోయినా మేం అమలు చేశాం.
- దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జీని నిర్మించాం. నగర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం, నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మా ప్రణాళికలు సాగాయని చెప్పడానికి కేబుల్ బ్రిడ్జి మీ కళ్ల ముందుకనపడుతున్నది.
- కేసీఆర్ కిట్‌ను కూడా మేం ఎన్నికల హామీగా చెప్పలేదు. చెప్పకపోయినా పేదింటి ఆడబిడ్డలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన పథకం ఇది. ప్రతీ రోజూ వేలాది మందికి ఉపయోగపడుతున్న మరో అద్భుత పథకం ఇది.
- లింకు రోడ్లతో నగర ప్రయాణాన్ని సుళభతరం చేశాం. 11 చోట్ల లింక్ రోడ్లను పూర్తిచేశాం. ఇవే కాదు.. ఇంకా అనేకం ఉన్నాయి. నగర ప్రజల సౌకర్యం, భద్రతకు పెద్దపీఠ వేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టాం.

## సమగ్ర జీహెచ్ఎంసీ చట్టం

కాలానికి అనుగుణంగా జీహెచ్ఎంసీ చట్టానికి ఇప్పటికే అనేక సవరణలు చేశాం. పాలనను మరింత సమర్థంగా సాగించడానికి త్వరలోనే సమగ్ర జీహెచ్ఎంసీ చట్టాన్ని రూపొందిస్తాం. ప్రజలకు మెరుగైన, పారదర్శక సేవలు అందించడంతోపాటు అధికారుల్లో బాధ్యతను పెంపొందించేలా నూతన చట్టం ఉంటుంది. ఇప్పటికే టీఎస్‌బీపాస్, నూతన రెవెన్యూ చట్టం వంటి పదునైన చట్టాలను తెచ్చాం. ఈ క్రమంలోనే నగర అభివృద్ధికి మరింత ఊతమిచ్చేలా కొత్త చట్టంలో నిబంధనలను పొందుపరుస్తాం.

## జీహెచ్ఎంసీ ప్రజలకు తీపికబురు..

జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రజలకు టీఆర్ఎస్ పార్టీ మరో తీపికబురు అందిస్తున్నది. జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు 10లక్షల గృహవినియోగ నల్లా కనెక్షన్లున్నాయి. వీరందరూ తాగునీటి ఛార్జీలు భారంగా ఉన్నాయని భావిస్తున్నారు. డిసెంబరు నెల నుంచి నెలకు 20వేల లీటర్లలోపు నల్లా నీళ్లు వినియోగించే గృహవినియోగదారులు నీటి బిల్లులు చెల్లించే అవసరం లేదు. నెలకు 20వేల లీటర్ల వరకు ప్రభుత్వం ఉచితంగానే నీటిసరఫరా చేస్తుంది. దీని ద్వారా నీటి దుబారా తగ్గుతుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వారిపై ఆర్థిక భారం కూడా తగ్గుతుంది. ఈ ప్రయోజనాన్ని జంటనగర ప్రజలు క్రమశిక్షణతో, నిబద్ధతతో నిర్వహించుకోవాలని టీఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. జీహెచ్ఎంసీ పరిధిలో ఈ ఉచిత నీటి పథకం మంచి చెడులను పరిశీలించి రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు విస్తరించే అంశాన్ని కూడా పరిశీలిస్తాం.





## సెలున్లకు ఉచితంగా విద్యుత్..

జీహెచ్ఎంసీతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్షౌరశాలలు (సెలున్లు)కు ప్రభుత్వం డిసెంబరు మాసం నుంచి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుంది. నాయి బ్రాహ్మణులు చాలా కాలంగా కోరుతున్న ఈ కోరికను రాబోయే డిసెంబర్ నుంచిప్రభుత్వం నెరవేర్చి
నాయి బ్రాహ్మణుల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడుతుంది.

## లాండ్రీలకు, దోబీఘాట్‌లకు ఉచిత విద్యుత్..

జీహెచ్ఎంసీ పరిధిలో, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రజక సామాజిక ప్రజలందరూ తాము దోబీఘాట్ల వద్ద వాడుతున్న విద్యుత్‌కు, లాండ్రీలకు వాడుతున్న విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. డిసెంబరు నుంచి జీహెచ్ఎంసీతోపాటు రాష్ట్రంలోని అన్ని దోబీఘాట్లకు, లాండ్రీలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తాం. ఇక జంటనగరాలలో ఇటీవల కురిసిన వర్షాలకు ధ్వంసమైన దోబీఘాట్‌లను పునరుద్ధరించడంతోపాటు నగరంలో అవసరమైనచోట అధునాతనమైన దోబీఘాట్‌లను కూడా నిర్మించి ఇస్తాం.

## కరోనా కాలానికి సంబంధించి మోటారు వాహన పన్ను రద్దు

కరోనా కాలంలో (మార్చి నుంచి సెప్టెంబర్ వరకు) లాక్‌డౌన్ వల్ల తీవ్రంగా నష్టపోయామని, తమను ఆదుకోవాలని జీహెచ్ఎంసీతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ వాహనాల నిర్వహకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,37,611 వాహనాలకు సంబంధించిన 267 కోట్ల మోటారు వాహన పన్నును రద్దు చేసి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. వారి విజ్ఞప్తిని మానవతా దృక్పథంతో స్వీకరిస్తున్నాం. వారిని ఆదుకోవాలని నిర్ణయించాం. మోటారు వాహనాలకు సంబంధించిన 267 కోట్లను (రెండు త్రైమాసికాలు) మాఫీ చేయాలని నిర్ణయించాం.

## పరిశ్రమలకు, వ్యాపార సంస్థలకు హెచ్‌డీ, ఎల్టీ కేటగిరిలకు కనీస డిమాండ్ ఛార్జీల మినహాయింపు

జీహె చ్ఎంసీతోపాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన అనేక పరిశ్రమలు మరియు అనేక రకాల వ్యాపార సంస్థల హెచ్‌డీ, ఎల్టీ కేటగిరి విద్యుత్ కనెక్షన్లకు సంబం ధించిన కనీస డిమాండ్ ఛార్జీలు (మినిమం డిమాండ్ ఛార్జీ) మార్చి నుంచి సెప్టెం బరు వరకు రద్దు చేయాలని కోరు తు న్నారు. కరోనాకాలంలో విధించిన లాక్‌డౌన్ వల్ల వ్యాపారాలు జరగక నష్ట పోయామని, కనీస విద్యుత్ ఛార్జీలను రద్దు చేసి తమను ఆదు కో వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందులో రాష్ట్రంలోని సినిమా థియేటర్లు కూడా ఉన్నాయి. కరోనా కాలానికి సంబం ధించిన ఆరు నెలలకు కనీస విద్యుత్ డిమాండ్ ఛార్జీలను రద్దుచేస్తాం.

## సినిమా పరిశ్రమకు బాసట...

కరోనాతో కుదేలై ఆర్థికంగా నష్ట పోయిన మరో రంగం సినిమా రంగం. మన హైదరాబాద్ నగరం సినిమా పరిశ్రమ, చిత్రనిర్మాణ రంగానికి దేశంలోనే పెట్టింది పేరు. చితికి పోయిన చిత్ర పరిశ్రమను పునరుజ్జీవింపచే యత్నానికి అన్ని చర్యలు తీసుకుంటాం. జీహె చ్ఎం సీతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్లకు ఇతర వ్యాపార సంస్థలతోపాటు ఉండే హెచ్‌టీ, ఎల్టీ కేట గిరి కనెక్షన్లకు సంబం ధించి విద్యుత్ కనీస డిమాండ్ ఛార్జీలను ప్రభుత్వం రద్దు చేస్తుంది.

- రాష్ట్రంలో 10 కోట్లలోపు బడ్జెట్‌తో నిర్మించే సినిమాలకు రాష్ట్ర జీఎస్టీ రీయంబర్స్‌మెంట్‌ను సహాయంగా అందించి చిన్న సినీ పరిశ్రమలను ఆదుకుంటామని హామి ఇస్తున్నాం.
- రాష్ట్రంలోని అన్నిరకాల సినిమాథియేటర్లలో ప్రదర్శనలను (షోలు) పెంచుకునేందుకు అనుమతి ఇస్తాం. మహారాష్ట్ర, కర్నాటక, ఢిల్లీలో ఉన్న విధంగా టిక్కెట్ల ధరలను సవరించుకునే వెసులుబాటును కల్పిస్తాం.





ఆరు కిలోల రేషన్ బియ్యం

ఆసరా పించన్లు

మిషన్ భగీరథ

మన నగరం
మన పార్టీ
మన పాలన

## తాగునీరు - మురుగునీటి నిర్వహణ

### తాగునీటికి గోస తీరుస్తాం

హైదరాబాద్ ప్రజలు నీళ్ల కోసం కొట్లాడుకునే రోజులను పోగొట్టినం. భవిష్యత్తు తరాల క్షేమం కోసం ఆలోచించి రాబోయే 50 ఏండ్లకు సరిపడా తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వాయర్ల నిర్మాణం చేపడుతున్నాం. కేశవాపురంలో రిజర్వాయర్ నిర్మాణానికి అన్ని రకాల అనుమతులు తీసుకొచ్చాం. అతి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.

### హైదరాబాద్ మహానగరానికి సమగ్ర సీవరేజి మాస్టర్‌ప్లాన్

పెరు గతున్న జనా భాకు అనుగుణంగా మురు గనీటి పారుదల వ్యవస్థను విస్తరించడం తోపాటు మురు గనీటి శుద్ధికి చర్యలు చేపడుతాం. ఇందు కోసం ఎస్ఆర్‌డీపీ తర హాలోనే వ్యూహాత్మక నాలాల అభివృద్ధి ప్రణా ళి (ఎ స్ఎన్‌డీపీ) ఏర్పాటు చేస్తాం. ఔటర్ రింగురోడ్డు లోపలి గ్రామాలవరకు ఈ వ్యవస్థను ఏర్పాటుచే యడం తోపాటు మురుగు శుద్ధికి ఎస్‌టీపీలు ఏర్పాటు చేస్తాం. డ్రైనేజీలను సరిచేస్తాం. దీనికి రూ.13,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఇప్పటికే ప్రణా ళిలు సిద్ధ మ య్యాయి. అమలు చేయాల్సి ఉన్నది.

### వరదనీటి నిర్వహణకు మాస్టర్‌ప్లాన్

ఇప్పుడు నగరంలోని నాలాలు, వరదనీటి కాలువల సామర్థ్యం కేవలం రెండు సెంటీమీటర్లే. అందుకే గట్టిగ వానపడితే రోడ్లు మునుగుతున్నయ్. ఇండ్లల్లకు నీళ్లు చేరు తున్నయ్. ఈ బాధలు తప్పాల్నంటే కనీసం 30 నుంచి 40 సెంటీమీటర్ల వర్షపాతాన్ని కూడా తట్టుకునే విధంగా నాలాలు, వరదనీటి కాలువలను ఏర్పాటుచేసుకోవాల్సిన అవసరం ఉన్నది. గత ప్రభుత్వాలు దీనిపై ఎన్నడూ దృష్టిపెట్టలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితిని మనం చూశాం. ఇలాం టివాటిని నివారించేందుకు సమగ్ర వరద నీటి నిర్వహణ ప్రణా ళి అవసరం ఉన్నది. దీని కోసం ఇప్పటికే వ్యూహాత్మక నాలా అభివృద్ధి విభాగాన్ని ఏర్పాటుచేశాం. ప్రణాళిక అమలుకు కోసం రూ.12,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాం. దీన్ని పూర్తిస్తా యిలో పట్టాల క్కిస్తాం.

### గోదావరితో మూసీ అనుసంధానం- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్

గోదారమ్మ ఇప్పటికే కాళేశ్వరం కాడ గట్టెక్కి.. కొండపోచమ్మ కాడ గుట్టెక్కింది. తర్వాతి దశలో ఆ నీటిని మన భాగ్యనగరానికి తరలిస్తాం. మూసీతో గోదావరి నీటిని అనుసంధానించి నదిని స్వచ్ఛంగా మారుస్తాం. మూసీ నదిని సమూలంగా ప్రక్షాళన చేయడంతోపాటు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఇప్పటికే ఏర్పాటుచేసింది. మూసీకి ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటుచేయడంతోపాటు చెత్త, చెదారాన్ని తొలగించడం, నది మధ్యలో మురుగునీటి ప్రవాహానికి సరియైన ఏర్పాటు చేయడం వంటివి ఇందులో





కారు గుర్తుకు ఓటేయండి.. కేసీఆర్‌ను బలపరచండి






ఉన్నాయి. మూసీ పరివాహక ప్రాంతంలో మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటుచేయడం ద్వారా శుద్ధిచేసిన నీటిని నదిలోకి వదిలేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించాం. దీనికోసం 59ఎస్‌టీపీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉన్నది. దీన్ని అమలు చేస్తాం. బాపూఘాట్ నుంచి నాగోల్ వరకు నది మధ్యలో బోటింగ్ వంటివి ఏర్పాటు చేస్తాం. వీటి కోసం రూ.5 వేల కోట్లకుపైగా వెచ్చించాలని యోచిస్తున్నాం. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లకు గోదావరి నుంచి నీళ్లను తరలిస్తాం.

## ప్రజా రవాణాకు పెద్దపీట

### రెండో దశ మెట్రోరైలు- ముత్యాల నగరానికి మరో మణిహారం

మెట్రో రైలు ప్రాజెక్టును రెండోద శలో రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు, బీహెచ్ఈఎల్ నుంచి మెహిదీపట్నం వరకు విస్తరిస్తాం. మేం గతంలో మెట్రో రైలు గురించి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశాం. మా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన డానికి హైదరా బాద్‌మెట్రో రైలు ఓ సజీవ తార్కాణం. ఈ ప్రాజెక్టులో కీలక మైన రెండో దశను ఈ దఫా పూర్తిచేస్తాం. హైదరాబాద్ అభివృద్ధి వేగాన్ని పెంచుతాం.

### ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రోరైల్ - వేగంగా విమానాశ్రయం దాకా

శంషా బాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వేగంగా వెళ్లడానికి ఎక్స్‌ప్రెస్ మెట్రోరైల్ ప్రాజెక్టును అమలు చేయబో తున్నాం. దీనికి సంబం ధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ అనుమ తి పొందింది. నగరంలోని ప్రధాన కేంద్రాల నుంచి మెట్రో రైలు నేరుగా ఎక్కడా ఆగకుండా విమానాశ్రయానికి చేరుకుంటుంది. తద్వారా ప్రయాణ సమయం కలిసివస్తుంది. ఇందుకోసం ప్రత్యేకంగా హైదరా బాద్ ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రోరైల్ లిమిటెడ్‌ను (హె చ్ఏఎంఎల్) ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

### ఎంఎంటీఎస్ విస్తరణ- అగ్గువకే ప్రయాణం

నగర ప్రజల రోజువారీ రాకపోకలను మరింత సౌకర్యవంతంగా మార్చడంపై మేం ప్రధానంగా దృష్టిపెట్టాం. ఇప్పటికే రహదారులు, మెట్రోరైలు విస్తరణ చేపట్టాం. ఇక ఎంఎంటీఎస్ రైళ్లను కూడా విస్తరిస్తాం. దీనికి సంబంధించిన సమగ్ర ప్రణాళికను రూపొందించాం. మాకు అవకాశం ఇవ్వండి. మరో 90 కిలోమీటర్ల మేర ఎంఎంటీఎస్ రైళ్లను మీ కోసం అందుబాటులోకి తీసుకువస్తాం.

### ఎస్ఆర్‌డీపీ రెండు, మూడు దశలు- ట్రాఫిక్ గోసలకు చెక్

టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నగరంలో ట్రాఫిక్ సమస్యలను తీర్చడంపై దృష్టిసారించాం. దీంట్లో భాగంగానే స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు (ఎస్ఆర్‌డీపీ)కి రూపకల్పన చేశాం. రూ.22వేల కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో తొలిదశ పూర్తయింది. నగరంలో పలు రోడ్లు, ఫ్లైఓవర్లు, కూడళ్ల అభివృద్ధిని పూర్తిచేశాం. నగరవ్యాప్తంగా రహదారులను సిగ్నల్‌ఫ్రీ రోడ్లుగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. ఎస్ఆర్‌డీపీ రెండో, మూడో దశను ఇక చేపడుతాం. మొదటి దశలో నగరంలోని వెస్ట్, ఈస్ట్‌జోన్ పరిధిలో పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తయింది. రెండోదశలో మరిన్ని ప్రాంతాల్లో వీటిని నిర్మిస్తాం.





మహిళ రక్ష.. షీ టీమ్స్



కల్యాణ లక్ష్మి



కేసీఆర్ కిట్స్

మన నగరం
మన పార్టీ
మన పాలన

### లింకురోడ్ల రెండవ దశ- జెల్ది ఆఫీస్‌కు.. ఇంటికి

జెల్ది ఆఫీస్‌కు చేరాలె.. మళ్లా ఇంటికి జెల్ది పోవాలె' సామాన్యులు కోరుకునేది ఇదే. దీనిని సాకారం చేసే క్రమంలో లింక్ రోడ్లను ఏర్పాటు చేస్తున్నాం. మొదటిదశలో 37చోట్ల లింకురోడ్ల నిర్మాణం చేపట్టాం. ఇది అద్భుత ఫలితాన్ని ఇచ్చింది. రెండోదశలో మరో 11రోడ్లకు ఇటీవలే ప్రభుత్వం అనుమతులు మంజూరుచేసింది. మొత్తం 125 చోట్ల లింక్‌రోడ్లు నిర్మించాలని యోచిస్తున్నాం. దీనివల్ల నగరవాసికి రవాణా సౌకర్యం మెరుగవుతుంది. రవాణాలో సమయం ఆదా అవుతుంది.

### ఎలివేటెడ్ బీఆర్‌టీఎస్- నగర రవాణా చరిత్రలో మరో సువర్ణాధ్యాయం

నగరవాసులకు ఇప్పటికే మెట్రోరైలును అందుబాటులోకి తెచ్చినం. రాబోయే అయిదేండ్లలో నగర రవాణా చరిత్రనే మలుపుతిప్పేలా ఎలివేటెడ్ బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం (బీఆర్‌టీఎస్) తీసుకురాబోతున్నాం. ఇది హైదరాబాద్ చరిత్రలోనే విప్లవాత్మకమైన మార్పుగా నిలువబోతున్నది. మా పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ. బీఆర్‌టీఎస్‌పై ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టాం. అతిత్వరలోనే హైదరాబాద్ రహదారులపై కొత్తతరహా రవాణా సౌకర్యాన్ని అమలులోకి తీసుకువస్తాం. మెట్రో రైలు విస్తరణకు అవకాశంలేని ప్రాంతాల్లో ఈ ఎలివేటెడ్ బీఆర్‌టీఎస్‌ను తీసుకువస్తాం.

### రీజనల్ రింగురోడ్డు

హైదరాబాద్ చుట్టూ ఇప్పుడున్న ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల మరో రింగ్ రోడ్డును నిర్మిస్తాం. రీజనల్ రింగ్ రోడ్డుగా ఇది తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీని పెంచుతుంది. హైదరాబాద్ అభివృద్ధికి ఇది చోదకశక్తిలా ఉపయోగపడుతుంది. రోజురోజుకు విస్తరిస్తున్న హైదరాబాద్ అభివృద్ధికి రీజనల్ రింగ్ రోడ్డు మరో కీలకమలుపు అవుతుంది.

### ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్

నగరంలో ట్రాఫిక్ రద్దీకి చెక్ పెట్టేందుకు మెట్రో, ఎంఎంటీఎస్, బీఆర్‌టీఎస్ ద్వారా విస్తృత ప్రజారవాణా సౌకర్యం కల్పించడంతోపాటు పాదచారుల కోసం ఫుట్‌పాత్‌లు, స్కైవాక్‌లు, సైకిల్ ట్రాక్‌లను ఏర్పాటుచేస్తాం..





కారు గుర్తుకు ఓటేయండి.. కేసీఆర్‌ను బలపరచండి



హరితహారం



హాస్టళ్లలో సన్నబియ్యం



రహదారుల అభివృద్ధి

మన నగరం
మన పార్టీ
మన పాలన

## పర్యావరణ హిత నగరంగా మన హైదరాబాద్

### అర్బన్ లంగ్స్ స్పేస్‌లు- మహా నగరానికి కొత్త ఊపిరి ..దీన్ని కొనసాగిస్తాం

హైదరాబాద్‌లో అర్బన్ లంగ్స్ స్పేస్‌కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. ఇప్పటికే 50 అర్బన్ లంగ్స్ స్పేస్‌లను గుర్తించింది. థీమ్‌పార్క్‌లను ఏర్పాటుచేస్తున్నది. గత ఐదేండ్లలో వెయ్యి నర్సరీలను ఏర్పాటుచేశాం. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా కోట్ల మొక్కలు నాటి సంరక్షిస్తున్నాం.

### చెరువుల సుందరీకరణ ప్రక్రియను కొనసాగిస్తాం

జీహెచ్‌ఎంసీ పరిధిలో 185 చెరువులు, హెచ్‌ఎండీఏ పరిధిలో సుమారు 2,700 చెరువులు ఉన్నాయి. వీటిని దశలవారీగా సుందరీకరించే పని ఇప్పటికే మొదలైంది. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ పరిధిలో రూ.250 కోట్లతో 20 చెరువులు, హెచ్‌ఎండీఏ పరిధిలో రూ.120 కోట్లతో మరో 20 చెరువుల సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. మిగిలినవాటిని పూర్తిచేస్తాం. నగరవాసులకు అహ్లాదాన్ని పంచేందుకు, ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు చెరువులు ఉపయోగపడుతాయి.

### కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వాహనాలు

నగర ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు, కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు మేం కట్టుబడి ఉన్నాం. దశలవారీగా నగరంలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని పెంచుతాం. నగరంలో ఉన్న ఆర్టీసీ బస్సుల రూపురేఖలు మారుస్తాం. రాష్ట్రంలో కాలుష్యకారక వాహనాలను తగ్గించి, విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తాం. 2030 నాటికి జపాన్, 2060 నాటికి చైనా.. జీరో కార్బన్ సిటీలను ఆవిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. తెలంగాణలోనూ హైదరాబాద్‌ను జీరో కార్బన్ సిటీగా మార్చాలన్నదే మా లక్ష్యం. ఈ దిశగా ఇప్పటికే ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీని తీసుకొచ్చాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగదారులకు, తయారీ పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం.





వికలాంగులకు చేయూత



తెలంగాణకు జల హారతి



స్కిల్ డెవలప్‌మెంట్

మన నగరం
మన పార్టీ
మన పాలన

### వ్యర్థాలకు కొత్త అర్థం

నగరంలో ఘనవర్థాల నిర్వహణలో ఎండ్ టు ఎండ్ సొల్యూషన్ తీసుకొచ్చాం. 'వేస్ట్ టు వెల్త్' దిశగా వ్యర్థాలకు కొత్త అర్థం చెప్పేలా ప్రత్యేక పాలసీని రూపొందించాం. ఇందులో భాగంగా వ్యర్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాం. రోజూ 500 టన్నుల వ్యర్థాల నుంచి 23 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ వ్యర్థానికి అర్థాన్ని ఇస్తున్నాం. ప్లాంట్ల సామర్థ్యాన్ని మరో 500 టన్నులకు.. విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని 43 మెగావాట్లకు పెంచుతాం. వ్యర్థాల రవాణాకు ఆధునిక వాహనాలను సమకూర్చుతున్నాం. నిర్మాణ వ్యర్థాలను రీసైకిల్ చేసేందుకు ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నాం

## ప్రజారోగ్యానికి ప్రత్యేక దవాఖానలు

### నలువైపులా టిమ్స్ సేవలు.. 350 బస్తీ దవాఖానలు

మీకు సుస్తీ చేస్తే ప్రైవేట్ దవాఖానలకు పరిగెత్తాల్సిన అవసరం లేకుండా చేశాం. వీటిల్లో డయాగ్నస్టిక్ సేవలు అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) పేరుతో ఇప్పటికే గచ్చిబౌలిలో ఒక ఆసుపత్రిని ప్రారంభించాం. వీటిని నగరం నలువైపులా విస్తరిస్తాం. మరో మూడు టిమ్స్‌ను నెలకొల్పుతాం.

### అభివృద్ధి వికేంద్రీకరణ

నగరం సమగ్రాభివృద్ధి దిశగా ఇప్పటికే అనేక చర్యలు చేపట్టాం. నలువైపులా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే లుక్ ఈస్ట్, లుక్ వెస్ట్ పాలసీలు అమలు చేస్తున్నాం. ప్రజలకు సమీపంలోనే అన్ని వసతులు సమకూరేలా 'మైక్రోసిటీ కాన్సెప్ట్'ను అమలుచేస్తాం. ఇందులో భాగంగా జోన్లవారీగా బస్టాండ్లు, హాస్పిటళ్లు, విద్యాసంస్థలు, షాపింగ్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకుంటాం.

### ఇన్వెస్ట్‌మెంట్ మ్యాగ్నెట్‌గా హైదరాబాద్

ఏరోస్పేస్, లాజిస్టిక్స్, ఫార్మా, ఐటీ, ఎలక్ట్రికల్, రియల్ ఎస్టేట్ రంగాల్లో హైదరాబాద్ దేశంలోనే అగ్రగామిగా ఉన్నది. ఈ ఒరవడిని కొనసాగిస్తాం. ఐటీని హైదరాబాద్ నలువైపులా విస్తరిస్తాం. నగరంలో అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం ఇస్తాం.










## నగర ప్రజలకు నాణ్యమైన విద్యుత్

### హైటెన్షన్ విద్యుత్ కేబుళ్లను అండర్‌గ్రౌండ్‌లో ఏర్పాటు

132 , 11 కేవీ హైటెన్షన్ విద్యుత్ కేబుళ్లతో నగర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని శాశ్వతంగా తొలగిస్తాం. ఇప్పటికే నగరంలోని అనేక ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి హైటెన్షన్ విద్యుత్ కేబుళ్లను తొలగించాం. వాటిని అండర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేశాం. ఇందుకోసం అత్యధునిక టెక్నాలజీని వాడుతున్నాం. ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లు, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు రూ.2,000 కోట్లు ఖర్చుచేశాం. 24 గంటల విద్యుత్ సరఫరాను కొనసాగిస్తాం.

## ఉపాధి ఉద్యోగాలకు భరోసా

### ఉద్యోగ, ఉపాధి కల్పనపై భరోసా

ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావంలో యువత పాత్ర శ్లాఘనీయం. వారికి ఉపాధి, ఉద్యోగ మార్గాలను చూపడంపై టీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి నుంచి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నది. ప్రభుత్వ, ప్రైవేటు, ఐటీ, ఐటీ అనుబంధ పరిశ్రమల్లో లక్షలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే సంకల్పంతో అనేక సంస్కరణలు తెచ్చింది. వాటి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. దేశంలో అత్యధికంగా ఉపాధి, ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఈ విషయాన్ని చెప్పాయి.

### లక్షకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల కల్పన

దేశ చరిత్రలో ఒక రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎన్నడూ భర్తీ చేయలేనన్ని ఉద్యోగాలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) భర్తీ చేసింది. ఇదో రికార్డు. ఈ ఏడాది నవంబర్ నాటికి 36వేల ఉద్యోగాలను కమిషన్ నేరుగా భర్తీ చేసింది. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు 30 వేల ఉద్యోగాలను ఇచ్చింది. పంచాయతీరాజ్‌లో 9 వేల ఉద్యోగాలు ఇచ్చాం. రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థల్లో ఔట్ సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న 22,500 మందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాం. మరో 7,600 మందిని కొత్తగా రిక్రూట్ చేశాం. గురుకుల విద్యాసంస్థల్లో 3,500, సింగరేణిలో 12,500.. ఇలా అన్ని ప్రభుత్వ శాఖల్లో కలిపి లక్షా 25 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేశాం. ఇవన్నీ మీ కండ్లకు కనిపించేవే. తెలంగాణ యువత పట్ల నిజమైన ప్రేమ ఉన్న పార్టీ టీఆర్ఎస్. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కలిపి ఆరేండ్లలోనే 17 లక్షల 80వేల ఉద్యోగాలను కల్పించిన ప్రభుత్వంగా మరోసారి గర్వంగా చెప్తున్నాం. మరో అయిదేళ్లు జీహెచ్ఎంసీలో మాకు అవకాశం ఇవ్వండి.. మీ బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. యువతకు ఉద్యోగ కల్పనను మా భుజస్కంధాలపై తీసుకుంటాం.




పార్కుల సుందరీకరణ


కమాండ్ కంట్రోల్ సెంటర్


టీఎస్-ఐపాస్

మన నగరం
మన పార్టీ
మన పాలన

### యువత నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కేంద్రాలు

యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే టీ-హబ్,వీ-హబ్, టాస్క్, న్యాక్, నిథమ్ వంటి వాటిని ఏర్పాటుచేశాం. టీశాట్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాం. వీటిని కొనసాగిస్తాం. పీపీపీ పద్ధతిలో అనేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. స్టార్టప్‌ల స్థాపన, గ్రామీణ ఆవిష్కరణలకు అధిక ప్రాధాన్యం ఇస్తాం.

## శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు

శాంతి భద్రతలు కాపాడటానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇప్పటికే దేశంలో శాంతి భద్రతల రక్షణలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉన్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా నగర పోలీసులు 5 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. మరో 5 లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. మహిళల భద్రత కోసం దేశంలోనే తొలిసారిగా షీ టీమ్‌లను ఏర్పాటు చేశాం. ఇవి అద్భుతంగా పనిచేస్తున్నాయి. నేరాలను అదుపుచేసేందుకు కఠినమైన చట్టాలను, చర్యలను అమలు చేస్తున్నాం. మా ఈ సంకల్పాన్ని కొనసాగిస్తాం.

## పేదల సొంతింటికల సాకారం చేస్తాం

### డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం కొనసాగిస్తాం

నగరంలోని నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించాలని సంకల్పించాం. అతి త్వరలోనే వీటిని పేదలకు అందిస్తాం. ఇప్పటికే జియాగూడలో లబ్ధిదారులకు ఇండ్లను అందజేశాం. నిర్మాణం పూర్తవుతున్నకొద్దీ గృహప్రవేశాలు కొనసాగుతున్నాయి. కొల్లూరు వద్ద 60వేల ఇండ్లతో అతిపెద్ద టౌన్‌షిప్ ఆవిష్కృతం కాబోతున్నది.

- వివాదాస్పద స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్నవారి స్థలాల క్రమబద్ధీకరణ-వివిధ రకాల స్థలాల్లో అనేక సంవత్సరాలుగా ఉంటున్నవారికి లబ్ధిచేకూర్చేందుకు చర్యలు.
- ప్రభుత్వ జాగాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారి స్థలాల క్రమబద్ధీకరణ
- స్థలాలు ఉన్నవారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించి ఇండ్లు నిర్మించుకునేలా చర్యలు. రూ. ఐదు లక్షల వరకు ఇవ్వాలని ప్రతిపాదన






మైనార్టీలకు ప్రోత్సాహం


హెల్త్ సెంటర్లు


మెరుగైన భద్రత

మన నగరం
మన పార్టీ
మన పాలన

## సంక్షేమానికి పెద్దపీట కొనసాగిస్తాం

- అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ– గతంలో రేషన్‌పై పరిమితులు ఉండగా, ప్రస్తుతం ఎంతమంది కుటుంబ సభ్యులుంటే వారందరికీ ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నాం.
- అర్హులందరికీ సామాజిక భద్రత పెన్షన్లు
- బస్తీల్లో ప్రభుత్వ మోడల్ స్కూల్స్(ఇంగ్లీష్ మీడియం)ఏర్పాటు
- *‘అన్నపురాసులు ఒకచోట.. ఆకలిమంటలు ఒకచోట’* అన్నారు కాళోజీ.
  పేదలు ఆకలితో అలమటించొద్దనే లక్ష్యంతో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5 కే కడుపునిండా అన్నం పెడుతున్నాం. లాక్‌డౌన్ సమయంలో ఇవి పేదలను ఉచితంగా ఆదుకున్నాయి. వీటిని మరింత విస్తరిస్తాం. కూర్చొని తినే విధంగా ఏర్పాట్లు చేస్తాం.
- నగరానికి వచ్చేవారి కోసం అన్ని వసతులతో షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేశాం. వీటిని మరింత విస్తరిస్తాం.
- యాచకులు లేని నగరంగా మారుస్తాం.

## సీనియర్ సిటిజన్ల కోసం

- విద్యార్థులు, నిరుద్యోగుల సౌకర్యార్థం ఈ–లైబ్రరీల ఏర్పాటు– ఇంటర్నెట్ సౌకర్యం.
- సీనియర్ సిటిజన్ల కోసం ప్రతి డివిజన్‌లో లైబ్రరీ, సీనియర్ సిటిజన్స్ క్లబ్, యోగా సెంటర్, జిమ్ ఏర్పాటు చేస్తాం. ఉచితంగా బస్‌పాస్‌లు ఇస్తాం.



# కారు గుర్తుకు ఓటేయండి..
# హైదరాబాద్ అభివృద్ధికి తోడ్పడండి

**TELANGANA RASTRA SAMITHI**

C/0 Telangana Bhavan, Bhavani Nagar, Banjarahills, Hyderabad, Telangana - 500034.
Email: Contact@trspartyonline.org Tel: 040-2233445566, 2233445567 Fax: 050 23234522126